క్లుప్తంగా

ఏటీవో ఉద్యోగ విరమణ



దంపతులను సన్మానిస్తున్న అధికారులు

హుజూరాబాద్‌రూరల్: డివిజన్ సబ్‌ట్రెజరరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఏటీవో మొయిజ్ జహాన్ పదవీ విరమణ కార్యక్రమం పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి జరిగింది. ఈసందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఏటీవో దంపతులను శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ డిప్యూటీ డైరెక్టర్లు శ్రీనివాస్ కుమార్, విజయ సారధి, హుజూరాబాద్ సబ్‌ట్రెజరీ అధికారి శివరామకృష్ణ, మల్లేశ్, భూపాలపల్లి ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ బెనర్జీ, ఉమ్మడి జిల్లా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరి గులాం రసూల్ తదితరులున్నారు.

తహసీల్దార్‌కు వినతి

హుజూరాబాద్‌రూరల్: ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్, నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాముల పేరును తొలగించడం సరికాదని, దీనిపై ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలని వినతి పత్రంలో కోరారు.

ఎంఈవోకు సన్మానం



ఎంఈవోను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాములు నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, వెంకన్న, పరమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులపై స్పష్టత లేదు

శంకరపట్నం: రేషన్‌కార్డు కోసం ఎక్కడ దరఖాస్తు చేయాలో ప్రభుత్వం ఎలాంటి విధానాలు ప్రకటించలేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రసాద్ ఆరోపించారు. మండలంలోని కొత్తగట్టులో మంగళవారం మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రూ.రెండు లక్షల రుణమాఫీ, రైతుభరోసా అందించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల విడుదలలో కేంద్రం జా ప్యం చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, రాజిరెడ్డి, సంపత్, శ్రీనివాస్, తిరుపతి, సారంగపాణి తదితరులున్నారు.

గుంతలు పూడ్చివేత

గన్నేరువరం: చాకలివానిపల్లె గ్రామం మీదుగా గన్నేరువరం వెళ్లే ప్రధాన రోడ్డుపై గ్రామం నుంచి ఖాసీంపేట వాటర్ సంపు వరకు చాకలివానిపల్లె గ్రామస్తులు, యువకులు మంగళవారం శ్రమదానం చేపట్టారు. రహదారిపై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చారు. మహేశ్, కొమురయ్య, బాలయ్య, సుధాకర్, రాజు, గణేశ్, నర్సయ్య, అజయ్, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

జమ్మికుంట: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న గోపీచంద్ మహబూబ్‌నగర్‌లో ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ లచ్చయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రామ్‌సింగ్, పీడీ జగదీశ్, పీఈటీ సుమన్, ఉపాధ్యాయులను అభినందించారు.

గడువు పొడిగింపు

జమ్మికుంట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో దూరవిద్యలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేశ్, కోఆర్డినేటర్ రాజేంద్రం మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబర్ లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.



అందరం కలిసి ఆడేవాళ్లం



రామడుగు: చిన్నప్పుడు అందరం కలిసి బతుకమ్మ ఆడుకునేవాళ్లం. తంగేడు, గునుగు, కట్లపూలు తీసుకొచ్చేవాళ్లం, సాయంత్రం వాడలో ఒక్కచోట బతుకమ్మ ఆడుతుంటే గమ్మత్తుగా ఉండేది. ఇప్పుడు డీజేలతో ఎవరి వాడలో వారే ఆడుతుండ్రు.

- బుచ్చమ్మ, గోపాల్‌రావుపేట

ఆడబిడ్డల పండుగ



రామడుగు: పండుగనాడు కొత్త బట్టలతో బతుకమ్మ ఆడితే సంబరం అనిపిస్తుంది. తొమ్మిది రోజులు పొద్దుగాల్నే తీరొక్క పూలు తీసుకువచ్చి బతుకమ్మను పేరుస్తాం. బతుకమ్మ ఆడబిడ్డల పండుగ.

- పన్యాల ప్రణవి, ఇంటర్ విద్యార్థిని, వెదిర

గొప్ప పండుగ



రామడుగు: బతుకమ్మ పండుగ వచ్చిందంటే పిల్లలందరితో సంబురంగా వేడుకలు జరుపుకుంటాం. పెద్ద బతుకమ్మ రోజు రకరకాల పూలతో బతుకమ్మ పేర్చి సాయంత్రం దేవాలయం వద్ద ఆడుతాం. బతుకమ్మ మహిళలకు గొప్ప పండుగ.

- వి. లావణ్య, వెదిర

నల్లబ్యాడ్జీలతో ఏఈవోల నిరసన



శంకరపట్నం: నిరసన తెలుపుతున్న ఏఈవోలు

శంకరపట్నం: మండలంలోని ఏఈవోలు మంగళవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను క్లస్టర్‌లోని ఒక ఏఈవోలు ఆరువేల ఎకరాల నుంచి పదివేల ఎకరాల వరకు చేయడం కష్టతరమవుతుందన్నారు. సహాయకులను నియమించాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు విన్నవించినా పరిష్కరించడంలేదన్నారు. ఏఈవో ఐకాస పిలుపు మేరకు నిరసన తెలిపారు.

ఇల్లందకుంట: రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు సమస్యలు విన్నవించినా పరిష్కారం చూపకుండా ఏఈవోలపై ఒత్తిడి తీసుకువస్తున్నారని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గ్రామస్థాయిలో సహాయకులను నియమించాలన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో సత్తా

హుజూరాబాద్‌రూరల్: డీఎస్సీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు చెల్పూర్ గ్రామానికి చెందిన శనిగరపు మేఘన ఎస్జీటీలో 80.90 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇటీవల గ్రూప్–4 ఉద్యోగానికి సైతం ఎంపికైంది. టీచర్ వృత్తిని ఎంచుకుంటానని మేఘన తెలిపారు. గ్రామానికి చెందిన అక్తర్‌పాషా 82.6 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. అక్తర్ పాషా మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తూనే డీఎస్సీలో సత్తా చాటారు

జమ్మికుంట: పట్టణంలోని విజ్డమ్ కళాశాలలో ఇంటర్, చాణక్య డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ చదివిన ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన చుక్క రామకృష్ణ జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించాడు. మంగళవారం ఆయా కళాశాలల అధ్యాపకులు, నిర్వాహకులు విజేందర్‌రెడ్డి, రవీందర్, ప్రభాకర్‌తోపాటు తదితరులు రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

సైదాపూర్: మండలంలోని ఎలబోతారం గ్రామానికి చెందిన సరస్వతీ పుత్రుడు కొండపర్తి సంతోష్ ఏడాదిలో మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. పీజీ, బీఈడీ చేసి తండ్రి రాజయ్యకు వ్యవసాయ పనుల్లో సహాయం చేస్తూ పోటీ పరీక్షలు రాస్తూ మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఉద్యోగం చేస్తూనే, మరో రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. గురుకుల టీజీటీ ఫలితాల్లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించి సైదాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. డీఎస్సీ ఫలితాల్లో 78.53 మార్కులతో తెలుగు లాంగ్వేజ్ పండిట్‌లో జిల్లాలో మొదటి, 74.53 మార్కులతో ఎస్‌ఏ తెలుగు ఐదో ర్యాంకు సాధించాడు.

గిరిజన విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

సైదాపూర్: మండలంలోని రాయికల్ తండాకు చెందిన గిరిజన విద్యార్థిని బానోత్ స్మృతిక నీట్‌లో 492 మార్కులు సాధించి, కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. స్మృతిక చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివింది. వంగర గురుకులంలో పది వరకు, ఇంటర్ హన్మకొండలో చదివింది. పెరుకపల్లి మాజీ సర్పంచ్ బాదావత్ భిక్షపతి, శంకర్‌నాయక్, తదితరులు స్మృతికను అభినందించారు.

అదనపు బస్సులను నడిపించాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

గన్నేరువరం: కరీంనగర్ నుంచి గన్నేరువరం వరకు అదనపు ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ మండల నాయకుడు కాంతాల అంజిరెడ్డి, గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. మండల కేంద్రం ఏర్పాటు నుంచి రెండు బస్సులతో నాలుగు ట్రిప్పులు నడపుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బస్సులో రద్దీ విపరీతంగా పెరిగిందని, దీంతో బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్నారని, అదనపు బస్సు సర్వీసులను ప్రవేశపెట్టి ఇబ్బందులు తొలగించాలన్నారు. కరీంనగర్ నుంచి గుండ్లపల్లి మీదుగా గన్నేరువరం వరకు సైతం బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో ఇక్కుర్తి పర్శరామ్‌గౌడ్, చిట్కూరి కొమురయ్య, వెతిరే ఎల్లయ్య, ప్రజలు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి



గంగాధర: డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గంగాధర: విద్యార్థులు పట్టుదలతో చదువుతూ ఉన్నత స్థాయిలో రాణించాలని డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. విద్యార్థులు కలలను నిజం చేసుకోవడానికి కష్టపడాలని, ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయులు, ఉపాధ్యాయులు గోపాల్, ఇందిర, రాజమహేందర్, రాజు, మహేశ్వర్, రాధాకృష్ణ, దీప, సురేశ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాల సమయంలోనే లక్ష్యం ఏర్పరుచుకొని ఆదిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నగరపు రజిత అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

రాజాపల్లిలో స్వచ్ఛతాహీ సేవ



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న పోస్టుమాస్టర్ మహేందర్, తదితరులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాజాపల్లి గ్రామంలో కరీంనగర్ నెహ్రూ యువ కేంద్రం –రాజాపల్లి యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం పరిసరాల శుభ్రతపై అసోసియేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్, జనరల్ సెక్రటరీ తరుణ్, సభ్యులు నోముల లక్ష్మణ్, అనిల్, రాజ్‌కుమార్, మునిగాల ప్రణయ్, సిద్ధు, గిన్నారపు చరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని తపాలా కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులు రాచపల్లి కాంతమ్మ, లాల, మాటూరి పద్మను పోస్ట్‌మాస్టర్ మహేందర్ ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, రాజు, సందీప్, తిరుపతి, తిరుపతినాయక్, హరీశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

● డ్రగ్స్‌కు బానిసైతే జీవితం నాశనం


హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు మత్తుపదార్థలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని డీఎస్పీ ఉపేందర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై మంగళవారం విద్యార్థులతో అవగాహన సదస్సును నిర్వహించారు. నార్కొటిక్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను తీసుకోవడం ద్వారా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 8712671111 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడొద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కందుకూరి శంకర్, అకాడమిక్ అఫైర్స్ డాక్టర్ యోగేశ్ పండలిక్, సీఐ తిరుమల్, నార్కొటిక్ హెడ్‌కానిస్టేబుల్ పర్శరాం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

● పోస్టర్ ఆవిష్కరణ

సైదాపూర్: హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 7న నిర్వహించే బహుజన బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను సైదాపూర్‌లో బహుజన బతుకమ్మ వేడుకల మండల కన్వీనర్ మండల జంపయ్య మంగళవారం విడుదల చేశారు. డీసీసీ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడుకొండాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కామని వీరేశం, ఠాగూర్ శివదయాల్‌సింగ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మాదం స్వామి ఉన్నారు.

● ఏర్పాట్లలో నిమగ్నం కావాలి

గన్నేరువరం: బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని తహసీల్దార్ నరేందర్ సూచించారు. గన్నేరువరం జీపీ ఆవరణలో జీపీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.




సాక్షి స్పందన

జమ్మికుంట: పట్టణంలోని యాక్సిస్‌బ్యాంక్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాన్ని కమ్మేసిన చెట్టు కొమ్మలను సంబంధిత అధికారులు తొలగించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసుల ఆందోళన వ్యక్తం చేయగా మంగళవారం 'సాక్షి'లో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. దీనికి విద్యుత్ అధికారులు స్పందించారు. చెట్టు కొమ్మలు తొలగించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

ముందస్తు బతుకమ్మ సంబరాలు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీ, స్కూళ్లు పలు ప్రాంతాల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సాయంత్రం వరకు ఆడిపాడారు. ప్రకృతిని పూజించే పూల పండుగ అని పలువురు పేర్కొన్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అని ఎస్సార్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, ఆయా స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, టీచర్లు పేర్కొన్నారు. వేడుకల్లో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



చొప్పదండి: ఆర్నకొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో...



చొప్పదండిలోని స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



గంగాధరలో బతుకమ్మలతో విద్యార్థినులు



వేడుకల్లో ఎస్సార్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి



శంకరపట్నం: మోడల్‌స్కూల్‌లో...



తిమ్మాపూర్: మోడల్ స్కూల్‌లో..



గన్నేరువరం: చొక్కారావుపల్లెలో



చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లో..



మానకొండూర్‌లో...



శంకరపట్నం పాఠశాలలో ..



గంగాధర: సురభి పాఠశాలలో..



హుజూరాబాద్‌రూరల్: ఏకశిల స్కూల్‌లో..



శంకరపట్నం: కేశవపట్నంలో ఆశాకార్యకర్తలు



గన్నేరువరం: గునుకులకొండాపూర్ వాగ్దేవి విద్యామందిర్‌లో బతుకమ్మ వేడుకలు



రామడుగు: వెలిచాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, టీచర్లు

క్రైం వార్తలు

స్థల వివాదంపై డీపీవో విచారణ

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి పద్మ, శ్రీరామోజు ఆంజనేయులు స్థల వివాదంపై మంగళవారం ఒకరికొకరు ఫిర్యాదు చేసుకోవడంతో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా స్థలాన్ని పరిశీలించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీవో శ్రావణ్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్ అడ్మిన్‌పై ఫిర్యాదు

గంగాధర: గంగాధర సైనికులు అనే వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ దేశెట్టి శ్రీనివాస్‌పై గ్రూపు సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ రచించిన ఓ పుస్తకంలోని వాక్యాలను వక్రీకరిస్తూ గ్రూప్‌లో ఫార్వర్డ్ చేస్తూ వ్యక్తుల మధ్య ఘర్షణ సృష్టిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివాదాలకు కా రణం అవుతున్న శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

చికిత్స పొందుతూ మృతి

గంగాధర: పురుగుమందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన భీమా అజిత్ కుమార్(28) దుబాయి నుంచి స్వగ్రామానికి వచ్చాడు. పని దొరక్కపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆదివారం పురుగుమందు తాగాడు. కుటు ంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య శ్రీలత ఫిర్యాదుతో మంగళవారం కేసు దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

వీణవంక: మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన యార రాజమ్మ(70) పాముకాటుతో మృతి చెందింది. కుటుంబీకుల తెలిపిన వివరాలు.. రాజ మ్మకు ఇద్దరు కొడుకులున్న గ్రామంలో వేరేచోట ఒంటరిగా ఉంటోంది. సోమవారం రాత్రి భోజనం చేసి నిద్రపోవడానికి మంచం దగ్గరకు వెళ్లగా పాము కాటేసింది. కొద్దిసేపటికి సమాచారం ఇవ్వగా జమ్మికుంటలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని తెలిపారు.

రౌడీ షీటు నమోదు

జమ్మికుంట: ఇసుక అక్రమ రవాణా చేస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి తిరుపతి అలియాస్ వెంకటేశ్‌పై మంగళవారం రౌడీషీట్ నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. విధులకు ఆటంకం కలిగించినా దురుసుగా ప్రవర్తించిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక: మండలంలోని చల్లూరు మానేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా మంగళవారం మానేరు వాగు నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను జమ్మికుంటకు తరలిస్తుండగా పట్టుకొని ఠాణాకు తరలించామని, డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.